23న సెంచూరియన్ లో స్నాతకోత్సవం

వైస్ ఛాన్సలర్ మహంతి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఈనెల 23న నెల్లిమర్ల సెంచూరియన్ విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యా యని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి చెప్పారు. గురువారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలలో ఒకరికి గౌరవ డాక్టరేట్ ను, 140 మందికి డిగ్రీలను ప్రధానం చేయ నున్నట్టు తెలిపారు. అలాగే 12మందికి బంగారు పతకాలు, ఏడుగురికి నగదు ప్రోత్సాహకాలను అందిం చనున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో నాణ్యమైన నైపుణ్య విద్యను అందిస్తు న్నామన్నారు. సంప్రదాయ విద్యాపద్ధతులలోగాకుండా ఆచరణాత్మక వద్ధతుల్లో విద్యను బోధించడం వల్ల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం అమల్లో ఉన్న కోర్సులతోపాటు వచ్చే విద్యా సంవత్సరం నుంచి బిఎస్సీ వ్యవసాయం, ఫిజియోథెరపీ, కార్డియో వాస్క్యులర్, బిఎస్సీ నర్సింగ్ వంటి కొత్త కోర్సులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ నేడు మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ఇక్కడ అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ వేడుకలకు ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ముక్తికాంత మిశ్రా, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎస్.రావులతోపాటు ముఖ్యఅతిధిగా లార్సెన్ అండ్ టోబ్రో ఇన్ఫోటెక్ సాఫ్ట్ వేర్ సంస్థ లోని మైండ్ ట్రీ విభాగం చీఫ్ సస్టయినబిలిటీ ఆఫీసర్ పణీష్ రావు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ మాధవరావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీ డయోల్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ ఆధ్వర్యంలోలో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి నగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నిరుపేద దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే త్రిచక్ర వాహనాలను అందజేశారు. ఈ నందర్భంగా ఫ్లోర్ లీడర్ ఎస్వివి రాజేష్, వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరగడం గొప్ప విషయం అన్నారు. ఎన్నికల హామీలను తూచా తప్పకుండా మాట తప్పకుండా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందిస్తూ, అవినీతి రహితంగా పాలన సాగించడం వలన ప్రజా మద్దతు అనూహ్యంగా లభిస్తుందన్నారు. మరలా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలన్న కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చులయ యాదవ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో మహిళా మేట్ల పనితీరు కీలకం

విశాలాంధ్ర-జామి: ఉపాధి హామీ పథకంలో మహిళా మేట్‌ల పనితీరు ప్రస్తుతం కీలకమైనదని ఎంపిడివో ఎం.నతీష్ అన్నారు. గురువారం స్థానిక ఉపాధి కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఉపాధి హామీ పథకం మహిళా మేట్‌లకు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి స్థానిక జెడ్‌పిటిసి గొర్లె నరయు, ఎంపిపి ఎస్.అరుణతోపాటు పలువురు సర్పంచ్‌లు,ఎంపిటిసిలు హాజరయ్యారు. ఎపివో కె.శేఖర్ మేట్‌లకు ఉపాధిహామీచట్టంపై అవగాహన కల్పించారు. అలాగే చెరువులల మట్టి త్రవ్వకాలు ఏవిదంగా త్రవ్వకాలు చేయాలో,ఏవిదంగా కొలతలు వేయాలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధిపథకంలో నిభందనలును పూర్తిస్థాయిలో మేట్‌లు అవగాహన కల్పించుకుంటే వారి పరిదిలోని 50కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతీ ఒక్కరికి తగిన కూలీ వచ్చేలా చూడాలన్నారు.

తిరుమలలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర- శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని తన తో పాటు 43 రోజుల పాటు తిరుమల వరకు పాదయాత్రలో పాల్గొన్న ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం సాయంత్రం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాల సారధి, రాష్ట్ర ప్రజల పెన్నిధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెయ్యేళ్లు వర్ధిల్లాలని శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించానని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధారాజు, జెడ్పిటీసీ వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషి కుమారి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లాకు చేసిన అభివృద్ధి లేకే చంద్రబాబు వ్యక్తిగత విమర్శలు

జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన హయాంలో రాష్ట్ర అభివృద్ధికి ఏమీ చేయకపోవడం తో సిఎం జగన్మోహన్ రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని విజయనగరం జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీని వాసరావు అన్నారు. జెడ్పి సమావేశ మందిరంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2019 ఎన్నికల ముందు హడావుడిగా భోగాపురం ఎయిర్ పోర్ట్ కు శంకుస్థాపన చేశారనీ, తాము అధికారంలో వుంటే 2020లోనే ఎయిర్ పోర్ట్ పూర్తిచేస్తామని చంద్రబాబు నాయుడు అనడం ఆశ్చర్యంగా వుందన్నారు. అప్పట్లో స్థానంలో వివాదాలున్నా శంకు స్థాపన చేశారన్నారు. అన్ని వివాదాలు సమసిపోయాక జగన్మోహన్ రెడ్డి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన చేశారన్నారు. అసలు చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు చేసిందేమిటో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి వుందన్నారు. మూలపేటలో పోర్ట్ నిర్మాణం పనులు జరుగుతున్నాయనీ, పూస పాటిరేగలో కొత్త పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. ఉచితాలకు అలవాటు పడొద్దని బాలకృష్ణ యువగళం సభలో పిలుపునిచ్చారనీ, మరి టిడిపి ప్రకటించిన ఉచితాలకు ఏం సమాధానం చెపుతారన్నారు. బిసిలను జగన్మోహన్ రెడ్డి మోసం చేశారంటున్న చంద్రబాబు తన హయాంలో ఇదే విజయనగరం జిల్లాలో బిసి మహిళను తప్పించి క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన వారిని మంత్రిగా ఎలాచేశారో చెప్పాలన్నారు. పవన్ కళ్యాణ్ అరెస్ట్‌ల గురించి మాట్లాడుతున్నారనీ, న్యాయస్థానం ఆదేశాలతో చంద్రబాబు నాయుడు అరెస్ట్ జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ట్యాబ్ లిస్తే లేనిపోని విమర్శలు చేస్తున్నారనీ, ఎంతో మంది ఇళ్లల్లో ట్యాబ్ వాడు తున్నారన్నారు. టీడీపీ మానిఫెస్టోలో తెలిపిన నిరుద్యోగ భృతి ఏమైందో చెప్పాలన్నారు. సమావేశంలో పలాస నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు, వేపాడ జెడ్పిటిసి సేనాపతి అప్పారావు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

నూతన భూహక్కు చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నూతన భూహక్కు (ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) చట్టాన్ని రద్దు చేయాలన్న డిమాండుతో ఎస్.కోట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. చేసిన నూతన భూహక్కు చట్టానికి నిరసనగా ఈనెల 22వ తేదీ వరకు వరుసగా మూడు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరించి ప్రదర్శనలు చేస్తున్నామని న్యాయవాదుల సంఘ అధ్యక్ష, కార్యదర్శి అల్లు సత్యాజీ, డబ్ల్యు.ఎస్.శర్మ వెల్లడించారు. వారు మాట్లాడుతూ భూ తగాదాలకు సంబంధించిన కేసులను జేసీలు, ఆర్డీవోలు, ఎంఆర్వోల పరిధిలోకి బదలా యించడం తగదన్నారు. ఆ చట్టాన్ని వెంటనే నిలిపి వేయాలని, లేకుంటే రిలే నిరాహారదీక్షలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జి. సూరిదేముడు, గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు, ఎం.చంద్రశేఖర్, టీవీఆర్‌మూర్తి, ఎం.అనూరాధ, బీవీఎస్ రామారావు, బి.సత్యనారాయణ, జి.చిట్టిబాబు, ఆర్.సత్యనారాయణ, బి.వెంకట రావు, సీహెచ్‌ఆర్‌ఏ నాయుడు, బోని శేఖర్ బాబు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులు పెట్టుకుని అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-గజపతినగరం: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు 10వ రోజు చెవిలో పువ్వులు పెట్టు కొని గురువారం గజపతి నగరంలోని జాతీయ రహదారి పక్కన నిరసన తెలిపారు ఈ నిరసనలో కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని ఇవ్వాలని మన సమస్యల పరిష్కరించాలన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి అంగన్వాడి లబ్ధిదారుల పిల్లలు తల్లులు వచ్చి మద్దతు తెలిపారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి జ్యోతి ఎం సుభాషిని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

300 మంది విద్యార్థులకు ఐరన్ మాత్రల పంపిణీ



విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 300మంది విద్యార్థులకు గురువారం ఐరన్ మాత్రలు మింగించారు. స్థానిక పీహెచ్‌సీ ఆశాకార్యకర్తలు బి.కాంత, జీ కృష్ణవేణి తదితరులు పాఠశాలలోని అన్నితరగతుల విద్యార్థులకు ప్రతి గురువారం పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా ఐరన్ మాత్రలను మింగించారు. పిల్లల్లో రక్తహీనత లేకుండా చేసేందుకు గానూ ప్రతి గురువారం విద్యార్థులకు ఈ మాత్రలను మింగిస్తున్నట్లు ఆశా కార్యకర్తలు తెలిపారు.

ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో గల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే శంబంగి చేతులు మీదుగా కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరిత ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని పేద ప్రజల అభివృద్ధి చూడలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఖండించారు. రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించి మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించడానికి కార్యకర్తలు నాయకులు ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడుబండి అధ్యక్షతన పుట్టినరోజు వేడుకలు

శృంగవరపుకోట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన ఎస్.కోట పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్.కోట దేవి జంక్షన్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం ఎస్.కోట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్స్ అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి, నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ మాట్లాడుతూ ప్రజల అభిమాన నేతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరొందారని అన్నారు. ఇక వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ 55 నెలల పాలనా కాలంలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99.95 శాతం నెరవేర్చామని వెల్లడించారు. దేశంలోనే ఇది ఒక రికార్డు అని స్పష్టం చేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ & కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, గట్రెడ్డి పైడితల్లి, వీరనారాయణం సోంబాబు, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, చింతల నారాయణమూర్తి, ఎలమంచిలి అప్పారావు, ఎంపీటీసీలు కదారి అప్పయ్య, పడాల ధర్మారావు, రామచంద్రరావు, ఆవాల కృష్ణ, పెనుగంటి జగదీష్ , మోపాడ కోటి, కొత్తూరు ఉల్లి శంకర్, సరిపల్లి గణేష్,యలమంచిలి రాంబాబు, నక్కా నాగరాజు, జయశంకర్, మామిడి బుజ్జి, పాలు రాము, కొట్టాం వెంకటరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రామతీర్థంలో పూజలు

నెల్లిమర్ల: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రామతీర్థంలో బద్దుకొండ అప్పలనాయుడు గురువారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పూజా కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు పాల్గొన్నారు. ముందుగా నాయకులు రామస్వామి దేవాలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గానికి సంబంధించి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డా.అవనాపు భావన, విక్రమ్ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర-విజయనగరం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కార్యాలయంలో చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంఛార్జ్ అవనాపు విక్రమ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులతో కలసి కేక్ కట్ చేసి, జై జగన్ అంటూ నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇచ్చిన హామీలలో 98 శాతం పూర్తి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు. ప్రజా సేవలో అలుపెరగని పోరాటం చేస్తూ సుపరిపాలన అందిస్తూ, నాయకత్వం, వ్యక్తిత్వం, రాజీలేని పోరాటాలతో జగన్మోహన్ రెడ్డి గారు ఈ తరానికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచారన్నారు. ముఖ్య అతిధిగా హాజరైన యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జ్ అవనాపు విక్రమ్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ విశ్వసనీయత, నమ్మకం, సమర్థవంతమైన నాయకత్వంతో పేదలకు పెద్ద కొడుకుగా, ఆడపడుచులకు అన్నగా, విద్యార్థులకు మేనమామగా, రైతులకు ఆత్మబంధువుగా, సంక్షేమానికి సారధిగా, రాజన్న వారసత్వాన్ని కొనసాగిస్తూ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో జన హృదయ నేతగా జగన్మోహన్ రెడ్డి గారు సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాళ్ల గౌరి శంకర్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలలో నిడగల్లు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-సీతానగరం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలోనిర్వహించిన చెకుముకి ప్రతిభ అన్వేషణ పోటీలలో నిడగల్లు ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.రోహిత్(10వ తరగతి) కె.ప్రవీణ్ (9వ తరగతి), టి వెంకటేష్ (8వ తరగతి)బృందము ప్రథమ స్థానంలో నిలచి 2024 జనవరి 7న జరుగబోవు పార్వతీపురంమన్యం జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారని ప్రదానోపాధ్యాయులు మరడాన శివున్నాయుడు తెలిపారు. ఈపోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు, మార్గదృకత్వం వహించిన ఉపాధ్యాయుడు నతీష్ రాజు మాస్టారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరాడాన. శివున్నాయుడు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

కేజీబీవీలో ట్యాబుల పంపిణి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మ పేట కేజీబీవీ బాలికల పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌ల పంపిణి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రభుత్వం కొత్తగా ఈఏడాది 8వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబులను గురువారం సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభంచేయగా మండలంలో ఈ పాఠశాలలో అందజేసారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కె.సింహాచలం, స్పెషల్ ఆఫీసర్ జేసంధ్య, సిబ్బంది శైలజ, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు మానవహార సమ్మె

విశాలాంధ్ర-పాచిపెంట: అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసి అంగన్వాడీలకు న్యాయం చేయాలని అంగన్వాడీల సంఘ నాయకురాలు తృడ ప్రభావతి అన్నారు .పది రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు . అంగన్వాడీలు లక్షలు కోట్లు అడగడం లేదని సమాన పనికి సమాన వేతనం అందించాలని అన్నారు. అంగన్వాడీలు వేతనం పెంచాలని అంగన్వాడీలకు న్యాయపరమైన హక్కులు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు .స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ ప్రాంగణంలో మానవహారంగా ఏర్పడి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేశారు. పది రోజులుగా వంట వార్పు భిక్షాటన మోకాళ్లపై నిరసన నల్ల బ్యాడ్జీలతో నిరసన మౌన నిరసన వంటి కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు అంగన్వాడీల కార్యక్రమాలకు గిరిజన సంఘం నాయకులు మంచాల శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు సూరి రామారావు తో పాటు పలువురు మద్దతుగా నిలిచారు ఈ కార్యక్రమంలో పాచిపెంట మక్కువ మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-సాలూరు రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో పెదపదం పంచాయతీ బాగువలస, మామిడిపల్లి,తోణాం పంచాయతీ కేంద్రాలలో వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. మామిడిపల్లిలో మండల వైకాపా అధ్యక్షుడు సువ్వాడ.భరత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, తోణాం లో వైకాపా జిల్లా కార్యదర్శి దండి.శ్రీనివాసరావు,ఎఎంసి ఛైర్‌పర్సన్ దండి.అనంతకుమారి ఆధ్వర్యంలో, పెదపదంలో మండల వైస్ ఎంపిపి రెడ్డి. సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డిపద్మావతి, ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి,స్వీట్లు పంచిపెట్టారు. అనంతరంపై గ్రామాలలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి మరొక మారు సిఎం చేసేందుకు మన మంతా కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పేదలకు ,రైతులకు కార్మిక, కర్షకులకు, యువతకు అభివృద్ధి ఫలాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి కి మనమంతా అండగా ఉండాలన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.అన్నివర్గాల వారు వచ్చే ఎన్నికలలో జగన్ కు మద్దతుగా నిలవాలని కోరారు.పై కార్యక్రమాలలో తోణాం సర్పంచ్ ముప్పల ఆదయ్య,వైకాపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలి

జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డా॥ జగన్మోహనరావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్/బెలగాం : కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఎంఆర్ నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం వైద్య సిబ్బందితో సందర్శించారు. గతంలో రక్తహీనతగా గుర్తించిన విద్యార్థుల ఆరోగ్యం ఏ మేరకు మెరుగుపడింది, ప్రస్తుతం వారి హీమోగ్లోబిన్ శాతం ఏ మేరకు వృద్ధి చెందినదీ, విద్యార్థుల్లో ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా తదితర అంశాలపై వైద్య సిబ్బంది స్కూల్ సిబ్బందిని ఆరా తీశారు. ఆరోగ్య సమస్యలు తెలియజేసిన కొంత మంది విద్యార్థులకు వైద్య సిబ్బందిచే రక్త పరీక్షలు చేయించి, తగు సూచనలు చేశారు. రక్తహీనతగా గుర్తించిన కిశోర బాలికల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలని, ప్రతీ రోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు వైద్యారోగ్యశాఖ చర్యలు చేపడుతున్నదని, అందుకు అవసరమైన పరీక్షలు, ఐరన్ మాత్రలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాలికలకు విధిగా ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు వేయించాలని, అదేవిధంగా సంబంధిత యాప్ లో పాఠశాల సిబ్బంది ఆ వివరాలు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా హీమోగ్లోబిన్ పరీక్షల నివేదికలను వైద్య సిబ్బంది ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. ఎనిమిది గ్రాముల శాతం కంటే హీమోగ్లోబిన్ తగ్గితే తీవ్రమైన రక్తహీనతగా పరిగణించాలన్నారు. హీమోగ్లోబిన్ వృద్ధి చెందని విద్యార్థులను గుర్తిస్తే వైద్యాధికారి సూచనలతో వారికి సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇందుకు సత్వరమే వ్యాధి గుర్తించేందుకు ప్రభుత్వం సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ పరీక్ష కిట్స్ ను పంపిణీ చేసిందన్నారు. ఈ మేరకు ఆయన విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, రక్తహీనత లక్షణాలు, రోగ నిరోధకశక్తి, పరిశుభ్రతపై ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి.విజయకుమార్, వైద్య సిబ్బంది డి. పోలమ్మ, పి.పద్మావతి, ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మక్కువలో జ్ఞాన విజ్ఞానవేదిక అధ్వర్యంలో చెకుముకి సైన్స్‌సంబరాలు

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో జ్ఞాన విజ్ఞానవేదిక అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చెకుముకి సైన్స్‌సంబరాలు మక్కువ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సైన్స్ సంబరాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలల 8.9.10వ తరగతి పిల్లలకి తేదీన పాఠశాల స్థాయి పోటీలు నిర్వహించారు. మక్కువ మండపంలో గల అన్ని ఉన్నత పాఠశాల ల్లో కలిపి మొత్తం 570మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావడం జరిగింది. అందులో 21మంది విద్యార్థులు మండలస్థాయి పరీక్షకు అర్హత సాధించారు. ఈ రోజు మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక, మక్కువ మండల శాఖ అధ్వర్యంలో, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సహకారంతో జరిగిన ఈ మండల స్థాయి పోటీలలో మొదటగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్వర్యంలో పరీక్ష పేపర్ ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు బృందాలుగా పరీక్ష నిర్వహించారు. ఈ మండల స్థాయి పోటీలలో మక్కువ ఉన్నత పాటశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా, శంబర ఉన్నత పాటశాల విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి హేమలత మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలవాలంటే, అన్ని రకాల పోటీలను ఎదుర్కోవాలని సూచించారు. స్థానిక వైద్యులు పి.మల్లేశ్వర మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగి, శాస్త్రీయ దృక్పథం పెరిగిన రోజున వారిలో విశాల ఆలోచనా దృక్పథం పెరుగుతుందని, తద్వారా వారు జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని తెలియచేశారు. పరీక్ష అంతరం స్థానిక వైద్యులు శ్రీ పి.మల్లేశ్వర మరియు శ్రీమతి పి.సీతామహాలక్ష్మి సహకారంతో విజేతలందరికీ బహుమతులు అందజేయడం జరిగింది. అదే విధంగా ఇటీవల ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ మరియు యు టి ఎఫ్ అధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఎం ఎం ఎస్ మోడల్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పాటశాల వారీగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జే వి వి ప్రతినిధులు రమేష్, రామారావు, .రాంబాబు, పి.మధు, యుటిఎఫ్ నాయకులు శివప్రసాద్, సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

రాతపరీక్ష లో అర్హత సాధించిన అభ్యర్థులకే ఉద్యోగాలు



విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ ఆధ్వర్యంలో పాలకొండ లో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో సూపర్ వైజర్, పంపుబాయ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఐటిడిఏ మీటింగ్ హాల్లో రాతపరీక్ష నిర్వహించారు. ఈ రాత పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుంది అని ఐడిబిఏ అధికారులు తెలిపారు. ఒక సూపర్ వైజర్ ఉద్యోగానికి 52 మంది దరఖాస్తు చేసుకోగా 41 మంది రాతపరీక్షకు హాజరయ్యారు. 7 పంపుబాయ్ ఉద్యోగాలకు 128 మంది దరఖాస్తు చేసుకోగా 87 మంది రాతపరీక్షకు హాజరయ్యారు. రాతపరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి తదుపరి పరీక్షలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ మంగవేణి, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దండుసూర లో పశువైద్య శిభిరం...

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని గుమ్మడి గూడ పంచాయతీ దండు సూరలో వెటర్నరీ డాక్టర్ శైలజ ఆద్వ ర్యంలో పశు విజ్ఞాన బడి నిర్వహించారు. ఈ సందర్భంగా మేక పిల్లలు మరణాలు నివారణకు మేకలు కు టీకాలు (పిపిఆర్ వేక్సినేషన్) ఈసందర్భంగా పశువుల వ్యాధులు పై వివిధ రకాల జాగ్రత్తలు సూచించారు. పశుసంవర్ధక సహాయకులు బి.ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

జడ్పిటిసి సభ్యురాలు లక్ష్మి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ



విశాలాంధ్ర-కొమరాడ : విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేసిన జడ్పిటిసి సభ్యురాలు లక్ష్మి రెండో విడతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం కొమరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ద్వారపురెడ్డి లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్ ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యురాలు ద్వారపూడి లక్ష్మీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నంత చదువు కోవాలని ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వరుసగా రెండో ఏడాది 8వ తరగతి విద్యార్థులకు ఆయన ప్రారంభించారు అలాగే కొమరాడ మండలం సంబంధించి 16 స్కూల్ కి సంబంధించిన 340 మంది విద్యార్థులకు ట్యాబ్ లో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన రెండో వైస్ ఎంపీపీ నంగి రెడ్డి శరత్ బాబు సర్పంచ్ సిరికి గంగమ్మ వైసీపీ నాయకులు కలింగే మల్లి బాబు పిఎసిఎస్ అధ్యక్షులు గోపాల్ కృష్ణ ఎంఈఓ జై నారాయణస్వామి ప్రధానో పాధ్యాయులు ఓలేటి సుధాకర్ వైసిపి కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

కౌశల్-2023 సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోగల ఎంఆర్ నగరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి కౌశల్ ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో ఎన్.ప్రేమ్కుమార్ విచ్చేశారు ప్రతిభ కనపరిచిన మొదట ద్వితీయ తృతీయ విద్యార్థులను గుర్తిస్తామన్నారు. కార్యక్రమం డీఈవో ఎన్. ప్రేమ్కుమార్ తోపాటు హెచ్ఎం విజయ్కుమార్ ఎంఈఓ కే.ప్రసాద్రావు కోఆర్డినేటర్ టి.రామకృష్ణ పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది.

పేద పిల్లల విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి భేష్

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పేద పిల్లల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి భేష్ అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. ఎస్.కోటలో 8వ తరగతి విద్యార్థులకు 2వ విడత బైజూస్ టాబ్స్ పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా మండల విద్యా శాఖాధికారి బి.నర్సింగరావు, మండల విద్యాశాఖాధికారి-2 గణపతి లక్ష్మిల అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముందుగా విద్యార్థులు అందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియహేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదపిల్లల విద్య అభివృద్ధి కోసం, మారు తున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీని ఎదుర్కొనే విధంగా విద్యలో అభివృద్ధి సాధించాలని 2వ విడతగా ఈ విద్యా సంవత్సరం బైజూస్ టాబ్స్ పంపిణీ చేసారని, వీటి ద్వారా పిల్లలు కష్టతరమైన అంశాలను సులభంగా నేర్చుకొనే అవకాశం ఉందన్నారు. ఇటువంటి అవకాశాలను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ముఖ్యమంత్రి అవకాశం కల్పించారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లి దండ్రులను బాగా చూసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధికి.. పేదల ఉన్నతికోసం ఎంతో శ్రమిస్తున్న జగన్ మోహనరెడ్డిని మరలా రెండోసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర రావు, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పోతానపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, పలు గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

డెంకాడలో... ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

డెంకాడ: డెంకాడ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులకు,కార్యకర్తలకు మరియు అధికారులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని ఆయన భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగజేయాలని ప్రజాసేవలో మరింతగా ఎదగాలని పేదవారి కోసం ఆలోచన చేసే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని 2024 లో కూడా ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్ర డైరెక్టర్లు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంపీపీ ట్యాబ్‌ల పంపిణీ

పూసపాటిరేగ: మండల కేంద్రమైన పూసపాటిరేగ జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్లో గురువారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎంపీపీ మహంతి కళ్యాణి మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు జగన్ మోహన్ రెడ్డి పంపిణీ చేస్తున్న ట్యాబులు ఎంతగానో ఉపయోగపడతాయని జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు వైస్ ఎంపీపీలు అల్లాడి రమేష్, చంటిరాజు, వైఎస్ఆర్ సీపీ నాయకులు మహంతి జనార్ధన, ఎల్లమనాయుడు, ఎంపీడీవో రాధిక. ఎంఈఓ విద్యార్థులు పాల్గొన్నారు.

భోగాపురంలో... ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

భోగాపురం : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు భోగాపురం గ్రామంలో గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైసిపి కోశాధికారి కందుల రఘుబాబు ముందుగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ మాట్లాడుతూ అడగకుండానే ప్రజల అవసరాలు గుర్తించి ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మళ్ళీ రెండవసారి ముఖ్య మంత్రి కావాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్మూరు సుభూషణరావు,పదాల భాను ప్రకాష్, పదాల శ్రీనివాసరావు, ఆళ్ల ఉదయబాబు, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, అడపా ప్రసాద్, బొల్లు నారాయణ గాంధీ, ఆళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురంలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

రామభద్రపురం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో 8వ తరగతి విద్యార్థులకుఎమ్మెల్యే వెంకట చిన అప్పలనాయుడు బైజ్యూస్ కంపెనీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు బైజుస్ కంపెనీతో ఒప్పందం కుదు ర్చుకొని నాణ్యమైన ట్యాబులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంగ్లీష్ విద్య విధానం తీసుకురావడం వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా మంచి విద్య అందించి వారి భావితరాలకు పునాదులు వేయడం జరుగుతుందన్నారు. చేయూత పథకం ద్వారా 45 సంవత్సరాలు దాటిన మహిళలకు 18,750 వారి యొక్క ఖాతాల్లో జమ చేసి వారి నీ ఆర్థికంగాబలోపేతం చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పథకం, సకాలంలో వేయడం వలన రైతులకు ఆ డబ్బులు ఎంతకైనా ఉపయోగపడతాయని అన్నారు. గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణరావు, స్కూల్ కమిటీ చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ రంగల భారతి, పిఎసిఎస్ చైర్మన్ శేఖర్, జెసిఎస్ కన్వీనర్ సింహాచలం నాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, డిప్యూటీ బ్రహ్మాజీ, ఎంఈఓ తిరుమల ప్రసాదు, పెంటయ్య, తాసిల్దార్ సులోచన రాణి, ఎంపీడీవో రమమణి, హై స్కూల్ హెడ్ మాస్టర్ కామేశ్వరరావు. తదితరు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం : ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి

భోగాపురం: జగనన్న విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి అన్నారు.మండల కేంద్రం లో గల ఆదర్శ పాఠశాలలో ఎంపిపి అధ్యక్షతన బైజూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ విద్యను కూడా పేదలకు అందించాలని ఘనమైన లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా మొదట విడతగా మండలం లో 340 ట్యాబ్ లను 8వ తరగతి పిల్లలకు పంపిణీ కార్యక్రమం జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుల సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ అప్పలనాయుడు ,తహసీల్దార్ సిహెచ్ బంగార్రాజు, మండల విద్యాశాఖ అధికారులు, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని, మోడల్ స్కూల్ సిబ్బంది, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా విజయనగరం జిల్లా ఐక్య క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం పట్టణములో కంటోన్మెంట్ లో సి.ఎస్.ఐ చర్చి గ్రౌండ్స్ లో విజయనగరం జిల్లా ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమములో డా.జూహాని హాలోనన్ దైవర్తమానము అందిచ్చారు. ఈ సం దర్భాభంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ ప్రజలందరికీ ఆదర్శనీయనీ,ఆయన విశ్వమంతటకి దేవుడు తెలిపారు. ఏసు ప్రభువు మన పాపాలనుండి విడిపించువాడనీ, ఆయన శాంతి మార్గములో అందరూ నడుచుకొవాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య. అతి థిగా పాల్గొన్న, వై ఎస్ ఆర్ యూత్ లీడర్ ఈశ్వర్ కౌసిక్, డా. బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ యేసులోక రక్షకుడనీ,ఆయన అందరికి సమాధానం కలుగజెస్తాడనీ అన్నారు అనంతరం వైసీపీ నేత అవనాపు విక్రమ్ క్రిస్మస్ కాండిల్ వెలిగించారు. డా. ఝాన్సీ లక్ష్మి కేక్ కట్ చేశారు. ,డా. ఎం. ఐసాక్, గ్రీటింగ్స్ తెలియచేసారు. బిషప్. ఎం పాల్సన్ రెవ.ఎస్.మధు, రెవ. ప్రేమనందం రెవ"ఉదయ్ చంద్ర కార్యక్రమమును నడిపించారు.అనంతరం కమిటి సభ్యులు ,వేదికను అలంకరించిన ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర మహమద్ నాసిర్, పి టి. సి. ప్రిన్సిపాల్ టి. ఆనంద్ బాబు అవునాపు విజయ్, రెవ.డి.ఎలీషా,డా.చార్లీ టామ్ ,డా. పాల్ శ్రీనివాస్, రెవ. బి. ఎమ్. రాజు, ఎల్.మధు సుధన్ రెవ.జయప్రకాష్, పాస్టర్ ఎన్. జాన్, రేవ.జి శ్రీధర్, రెవ. యబ్బోజు, రెవ.బి ఆనంద్, బ్రదర్. వాద్ర సంజీవి పాట్నాల పైడిరాజు, పెద్దఎత్తున దైవజనులు విశ్వాసులు పాల్గొన్నారు.

బాడంగిలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-తెర్లాం: బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో సమగ్రశిక్ష సహకారంతో చెకుముకి సైన్స్ సంబరాలు 2023లో భాగంగా 8,9,10 తరగతుల విద్యార్థులలో సైన్స్ పైన సంపూర్ణ అవగాహన కోసం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారని మండలంలో అనేక పాఠశాలలనుండి విద్యార్థులు హాజరుకాగా విజేతలుగా ప్రథమ స్థానం జడ్పీహెచ్ పాల్తేరు నుండి ఏ అశోక్, బి వరున్ కుమార్, పి గీతాంజలి నిలవగా ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ బాడంగి విద్యార్థులు ఎం.జై గణేష్, బి గీత, ఇ. కృష్ణాలోహిత్ నిలిచారు వీరు డిసెంబర్ 17న జిల్లాస్థాయిలో పోటీపడతారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సబ్బేన సత్యన్నారాయణ,"కె. ఈశ్వరరావు, డి.రమేష్,ఐవి.ప్రసాద్, మత్స రామకృష్ణ వివిధ పాఠశాల లనుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సీఎం జగన్మోహన్ రెడ్డి పటిష్టమైన విద్యా పునాది

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పటిష్టమైన విద్యా పునాదిని వేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బాబా మెట్టలోని బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు టేబ్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొత్తం 156 మంది విద్యార్థులకు టేబ్ లను అందజేశారు. బై జ్యూస్ విద్యా ప్రమాణాలతో కూడిన ఒక్కొక్కటి సుమారు 31,500 విలువ చేసిన ట్యాబులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. విద్యారంగంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో సమూలమైన మార్పులు తెచ్చి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేసారు. నగరంలో బాబామెట్టలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల మహిళా జూనియర్ కాలేజ్ గా మార్చాలన్నది తన ఆలోచనని చెప్పారు.మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఎన్నో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు.నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చిన ఘనత ఆయనదేనని అన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ఉన్నతస్థాయికి ఎదగాలంటే అది విద్యతోనే సాధ్యమని అన్నారు. ఎన్నో కష్టాలు ఓర్చి చదివిస్తున్న తల్లిదండ్రులకు భవిష్యత్తులో రుణం తీర్చు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో మరింత మెరుగైన ఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయా యాదవ్, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి,ఎంఈఓ రాజు, పాఠశాల

అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి కేంద్రాల ప్రారంభంపై ఉన్న శ్రద్ధ ధాన్యంకొనుగోలుపై ఎందుకు లేదు?

సీపీఎం, రైతునాయకుల ప్రశ్న

విశాలాంధ్ర-సీతానగరం: జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమ్మెలో ఉంటుండగా అధికారులు కేంద్రాల తాళాలు పగులగొట్టి చేస్తున్న శ్రద్ధ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఎందుకు లేదని జిల్లా సీపీఎంనేత రెడ్డి వేణు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి లక్షుమునాయుడు, రెడ్డి ఈశ్వరరావు, రమణ మూర్తిలు ప్రశ్నించారు. గురువారం సీతానగరంలో వారు విలేకరుల సమావే శాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎక్కడ చూసిన ధాన్యం నిల్వలు ఉన్నాయని, కోనుగోలుచేసిన నాథుడే కరువయ్యాడని గ్రామాల్లోని రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. మిల్లులకు బ్యాంకు గ్యారంటీ లేదని వాళ్ళు చెబితే, తమకు సంబంధంలేదని వ్యవసాయఅధికారులు చెప్పి చేతులు దులుపు కుంటున్నా రన్నారు. దాన్యానికి ట్రక్కుషీట్లు ఇస్తే దగ్గర మండలాలు కాకుండా దూరపు మండలాల మిల్లులకు ఇస్తున్నారని, రవాణా చార్జీలు, మిల్లు వద్ద దింపుడు చార్జీలు అడుగు తున్నందున రైతులు లబోదిబో మంటు న్నారని తెలిపారు. ప్రతీధాన్యం గింజను రైతుకు ఇబ్బంది లేకుండా కొంటామని సీఎం నుండి గ్రామస్థాయి అధికారి వరకు చెప్పడమే తప్ప ఆచరణలో అమలు జరగడంలేదన్నారు. దళారీల బారినపడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలిపారు. ఈఏడాది మండలాన్ని యూనిట్ గా తీసుకొని దాన్యం కోనుగోలు చేస్తామని అప్పట్లో చెప్పిన అధికారులు నేడు దానిపై మాట్లాడటం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉన్నాయని, ఎక్కడ రైతు భరోసా కేంద్రాల సిబ్బంది కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శన చేసి రైతుల ఆవేదనను గుర్తించి తక్షణమే ధాన్యం కొనుగోలుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దివంగత నేత కామ్రేడ్ వినోద్ మిశ్రా 25వ వర్ధంతి సభ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/ రూరల్: సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పెనుగుర్తి సంగం నాయకత్వంలో పార్వతీపురం మండలం పెద మరికి పంచాయితీ శిలేంద్రవలస, కొత్తూరు గ్రామంలో తదితర గ్రామాలలో దివంగత నేత కామ్రేడ్ వినోద్ మిశ్రా 25వ వర్ధంతి సభలను నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అఖిలభారత స్థాయిలో పార్టీని పునరుద్ధించి ప్రజల ప్రయోజనమే పార్టీ ప్రయోజనమని కామ్రేడ్ చారుముజుం దార్ భావజాలాన్ని విస్తృతంగా దేశం నలుమూలల్లో చెప్పి పార్టీ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజా సమస్యలపైన, హక్కులపైన ప్రజల దగ్గర సిపిఐ ఎంఎల్ పార్టీని చేరువ చేసినటువంటి వ్యక్తి కామ్రేడ్ వినోద్ మిశ్రా 25వ వర్ధంతి గ్రామ గ్రామాన దేశవ్యాప్తంగా పార్టీ నిర్వహించిందన్నారు. ప్రధానంగా భారతదేశం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని ప్రధానంగా ఏదైతే పార్టీని బలోపేతం చేయడానికి కామ్రేడ్ వినోద్ మిశ్రా అహర్నిశలు శ్రమించి భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్ది అతి పెద్ద పార్టీగా నిర్మించడం జరిగిందని, కామ్రేడ్ వినోద్ మిశ్రా అడుగుజాడల్లో యావత్ పార్టీ నడుస్తుందన్నారు. ఈనాటి దేశ పరిస్థితులు కేంద్రంలో ఉన్న బిజెపి దేశ సంపదను కార్పొరేట్లకు కొల్లగొట్టి పంచి వేయడం జరుగుతుందని, ఈ దేశం కోసం అనేకమంది అమరులు తమ యొక్క అమూల్యమైనటువంటి ప్రాణాలను ధారబోశారని, శ్రీకాకుళం జిల్లాలో కామ్రేడ్ వెంపటాపు సత్యం, కామ్రేడ్ ఆదిభట్ల కైలాసం, కామ్రేడ్ నాగభూషణం పట్నాయక్ ల ఆశయాలను కొనసాగించడానికి అమరవీరుల ఆశయాలను కొనసాగించడానికి ప్రజల హక్కుల కోసం ప్రజల పక్షాన ప్రజలతో ఉండి వాళ్లతో మమేకమైన ఈరోజు వాళ్ల సమస్యల కోసం పోరాటం జరుగుతుందన్నారు. కావున ఈ సందర్భంగా దేశంలో కూడా రానున్న 2024 ఎలక్షన్లలో పాసిజాన్ని ఓడించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఇండియా కూటమితో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ముందుకు నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ పెనుగుర్తి సంగం, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తామర సన్యాసిరావు, కామ్రేడ్ ఎఐసిసిటియు పార్వతీపురం మండల నాయకులు అజ్జారాపు దామోదర్, గౌతమ్, ఎఐసిసిటియూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డి. శ్రీనివాస్, శశిరేఖ, ప్రమీల, చిన్నారావు పాల్గొని నినాదాలతో హెూరెత్తించి సంతాపాన్ని తెలిపి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

నగర సుందరీకరణలో మెరిసిన మరో అందాల ఆకృతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగర సుందరీకరణలో మరో అందాల ఆకృతి మెరిసింది. స్థానిక 29వ డివిజన్ రింగ్ రోడ్డు ప్రాంతంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ముఖద్వారం వద్ద గజరాజుల ఆకృతులను ఈరోజు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆవిష్కరించారు. దీంతో ఆ ప్రాంతంలో సుందర వాతావరణం ఏర్పడింది. భారీ ఏనుగుల చుట్టూ ఫౌంటెన్ లను ఏర్పాటు చేసి విద్యుత్ కాంతులతో కాంతిలీనం చేశారు. దీంతో ఆ ప్రాంతమంతా కొత్త అందాలను సంతరించుకుంది.ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ 40 లక్షల రూపాయలు వ్యయంతో రింగ్ రోడ్డు ప్రాంతంలో ఏనుగు ఆకృతులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్లు అభివృద్ధిని చేస్తున్నామని, అందులో భాగంగా సుందరీకరణ పనులను కూడా పూర్తిస్థాయిలో చేపడుతున్నామన్నారు. ఇప్పటికే మయూరి జంక్షన్, అల్లూరి సీతారామరాజు విగ్రహం, దండి మార్చ్, వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వంటి అనేక ఆకృతులను ఏర్పాటు చేసి నగర అందాలను మరింతగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయ యాదవ్, జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు,కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, నగరపాలక సంస్థ ఇన్చార్జి ఈఈ దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ పాలనను నిరసస్తూ బీజేపీ నాయకుల ధర్నా

విశాలాంధ్ర-చీపురుపల్లి : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్ ఈశ్వర్ రావు ఆదేశాల మేరకు చీపురుపల్లి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ వి ఎల్ఎన్ రాజు అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా చీపురుపల్లి రహదారి పై ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధిక చార్జీలతో పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్న జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ నియంతృత్వ పాలనను నిరసిస్తూ నిరసన ధర్నా చేయడం జరిగిందని తెలిపారు . వైస్సార్సీపీ నేత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినండి ఇప్పటివరకు 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని అదేవిధంగా సర్దుబాటు, ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ ధరల పెంపుదలతో ప్రజలపై భారం మోపారు అన్నారు . అలాగే జగన్ రెడ్డి తన పాదయాత్రలో పేద ప్రజల పైన విద్యుత్ భారం పడకుండా తగ్గిస్తానని చెప్పిన మాట నిలబెట్టుకోవాలి అని డిమాండ్ చేశారు.అనంతరం విద్యుత్ విద్యుత్ అధికారులు కు వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీజేపీ చీపురుపల్లి మండలం అధ్యక్షులు ఇప్పిలి నీలకంఠం రాష్ట్ర మహిళ మోర్చా కార్యదర్శి పాక రాణి నాగ మల్లిక జిల్లా అధికార ప్రతినిధి అప్పారావు సీనియర్ నాయుకులు అల్లూరి రామకృష్ణ రాజు గరివిడి మండలం బీజేపీ అధ్యక్షులు త్రినాద్ రామ్ గారు బీజేపీ మెరకముడిదాం మండలం బీజేపీ అధ్యక్షులు సరిది రామునాయుడు మండలం ప్రధాన కార్యదర్శి హిమంది వెంకటరావు, చీపురుపల్లి బీజేపీ మండలం ఉపాధ్యక్షులు వెంకటరావు, మహిళా మోర్చా చీపురుపల్లి బీజేపీ మండలం అధ్యక్షురాలు యడ్ల పద్మ గరివిడి మండలం మహిళ మోర్చా అధ్యక్షరాలు లక్ష్మి అప్పారావు , ఉజ్జురి హరి తదితరులు పాల్గొన్నారు.

సీతం లో ఇంజనీరింగ్ డ్రాయింగ్ పై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం "ఎక్స్ప్లోరింగ్ డిజైన్ ఎక్సలెన్స్: ది వైటల్ ఎలిమెంట్స్ ఆఫ్ ఇంజనీరింగ్ డ్రాయింగ్స్" పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం అనుబంధ ప్రొఫెసర్ డాక్టర్.శ్రీ. ఎస్.నారాయణ రావు గౌరవ అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృజనాత్మక కల్పనను వాస్తవికంగా రూపొందించడంలో ఇంజనీరింగ్ డ్రాయింగ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆలాగే సాంకేతిక రంగం లో అనేక రంగాల్లో ఉపయోగ పడే మోడల్స్ ను ఒక్క చక్కని డిజైన్ పద్ధతులలో వివరించవచ్చు, అందుకు గాను ప్రప్రథమంగా గా ఇంజనీరింగ్ డ్రాయింగ్ సబ్జెక్ట్ ఒక్క ప్రాముఖ్యతను మెళుకువలను విద్యార్థులందరికీ ఈ సెషన్ ద్వారా వివరించారు.సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం లో నేర్చుకునే ఇంజనీరింగ్ డ్రాయింగ్ ప్రతి విద్యార్థి కి అవసరం అందుకు గానూ ఇటువంటి ప్రొఫెసర్ లు ఒక్క సూచనలు పాటిస్తూ ఒక లోతైన విశ్లేషణ చేయుటకు ఈ సబ్జెక్ట్ ఉపయోగ పడ్తుందని తెలిపారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ వీ రామమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తయారీ విధానం లో మొట్టమొదటి ఆలోచనను ఈ డిజైన్ పద్ధతుల ద్వారా ఒక రూపాన్ని ఎలా తయారు చేస్తారో అందుకు గాను ఇంజనీరింగ్ డ్రాయింగ్ సబ్జెక్ట్ ఒక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వెంకటలక్ష్మి , ఉపాధ్యాయులు ,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ పేటలో చురుగ్గా రీ సర్వే పనులు

పాల్గొన్న రెవెన్యూ, సర్వే సిబ్బంది

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని రామ స్వామి పేట గ్రామం లో రీ సర్వే పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నెల 16న గ్రామంలో రీ సర్వే పనులను ప్రారంభించిన రెవెన్యూ, సర్వేసిబ్బంది రైతుల సహకారంతో సర్వేపనులు చురుగ్గా జరుపుతున్నారు. ముందుగా వివాద రహిత భూములపై దృష్టి సారిస్తున్నారు. అలాగే రైతులందరికీ సమాచారం అందించడంతో వారు దగ్గర ఉండి భూముల గుర్తింపునకు సహకరిస్తున్నారు. కార్యక్రమంలో సర్వే సిబ్బంది శివ, వెంకన్న పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర -జామి: అంగన్‌వాడీల ఆందోళనా కార్యక్రమంలో భాగంగా గురువారం చెవిలో పువ్వులతో తమ నిరసన తెలిపారు. మండల కేంద్రమైన జామిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరసన శిబిరంలో అంగన్‌వాడీలు అధికసంఖ్యలో పాల్గొని ప్రభుత్వం తమ డిమాండ్‌లను పరిష్కరించాలని నినాదాలు చేసారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ సంఘనేతలు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నా మన్నారు. తమ సమస్యలకు పరిష్కారం లభించేవరకు సమ్మె విరమించేది లేదన్నారు.

లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపిడిఓ ప్రసాద్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గృహ నిర్మాణాలు, జిజిఎంపి పనులు, సచివాలయ పరిధి లోని రైతు భరోసా కేంద్రాలు, సచివాలయం భవనాలు, వెల్ నెస్ కేంద్రాల నిర్మాణాల లక్ష్యాలు పూర్తిచేయాలని ఎంపిడిఓ ప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని 21గ్రామ సచివాలయం ఇంజినీరింగ్ సహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. త్వరిత గతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు ఐహెచ్‌హెచ్ఎల్ లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌లో నమోదుచేసిన ఐ హెచ్ హెచ్ ఎల్ వివరాలను స్వచ్ఛ భారత్ మిషన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఆయనతో పాటు ఈఓ పిఆర్డీ కుమార్ వర్మ పాల్గొన్నారు.

వంగరలో ఇంటింటికి వాలంటీర్లు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-వంగర: మండల కేంద్రం వంగర గ్రామంలో వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల ను వాలంటీర్లు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద కొత్త కార్డులను ఉచితంగా ఇంటింటి కెళ్లి అందజేస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ను 25 లక్షల వరకు చికిత్స చేసుకోవచ్చన్నది తెలిసిందే. ఆరోగ్యశ్రీకి సంబంధించిన చికిత్సలు, ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల గురించి ఆరోగ్యశ్రీ ద్వారా 3257 రకాలు చికిత్సలకు వైద్యం అందిస్తారన్నది తెలిసిందే. అంతేకాక విశ్రాంతి తీసుకునే సమయంలో రోజుకు రూ.225లు చొప్పున్న నెలకు ఆరోగ్య అసర పథకం కింద రూ.5వేల వరకు ఆర్థిక సాయం అందిస్తారని ఆరోగ్యశ్రీ కార్డు నిబంధనల్లో తెలిపారు. ఈ సొమ్మును నేరుగా లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుందని మీ ఫోన్లో ఆరోగ్యశ్రీ ఆప్ ఇన్స్టాల్ చేసుకోవాలని వాలంటీర్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బొత్స విశాలాక్షి, వాలంటీర్ కారు రామారావు ఆశా వర్కర్లు జీ.మరియమ్మ ఎ.సత్యవతి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బంది పడకూడదు

ఆర్డీవో సాయి శ్రీ

విశాలాంధ్ర-మెంటాడ : ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేస్తూ రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని రైస్ మిల్లర్లకు రైతులకు మంచి అవగాహన ఉండేలా కృషి చేయాలని ఆర్డీవో సాయి శ్రీ అన్నారు. గురువారం జనరల్ విజిట్ లో భాగంగా ఆమె మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 17400 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణకు ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని అందులో భాగంగా ప్రస్తుతం నెల్లూరుకు 671 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని ప్రస్తుతం రైతుల కల్లాల్లో 1700 మెట్రిక్ టన్నుల ధాన్యం నిలవలు ఉన్నాయని వాటిని కూడా త్వరలో మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఇప్పలవలస, పెదచామలాపల్లి, చల్లపేట మిల్లర్లు బీజేలు సమర్పించారని మిగతా మిల్లర్లు త్వరగా సమర్పించే విధంగా ఆదేశించమని ఆమె తెలిపారు. ఇటు అధికారులు అటు మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేసినట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సచివాలయంలను, రైస్ మిల్లులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ సబ్ కలెక్టర్ సహదేత్ వెంకట్ త్రివినాథ్, ఎమ్మార్వో రామకృష్ణ వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనాదరణ కోల్పోవడం వల్లే హీరోలను వెంటబెట్టుకు వచ్చారు...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజాబలం కోల్పోయిన చంద్రబాబు వలస నేతలతో సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఎదవ చేశారు ఈరోజు ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.యువగళం పాదయాత్ర ముగింపు సభకు పవన్ కళ్యాణ్ రావడానికి నిరాకరిస్తే ఆయన వద్దకు వెళ్లి బ్రతిమలాడిన దుస్థితికి చంద్రబాబు దిగజారారని దుయ్య బట్టారు. జనాదరణ కోల్పోవడం వలన సినీ హీరోలు పవన్ కళ్యాణ్, బాలకృష్ణ వెంటబెట్టుకుని వచ్చారని అన్నారు. అధికార దాహమే తప్పా ప్రజలకు ఏ విధంగా ఆదుకుంటారో ఎక్కడా చెప్పలేదని అన్నారు. తెదేపా సభలకు జనాలు రాని దీనస్థితికి రావడం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా జన సమీకరణ చేసుకున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పైన విమర్శలు గుప్పించడానికే యువగళం సభ పెట్టారే తప్పా ఎన్ని కిలోమీటర్లు పాదయాత్ర చేశారో స్పష్టంగా చెప్పలేని స్థితికి దిగజారారని అన్నారు. ఎక్కడ ఓటమి చెందుతామో అన్న భయంతో పొత్తుల పెట్టుకుని ఎన్నికలకు వెళ్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక్కరే ధైర్యంతో ఎన్నికలను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. నగరంలో తాము చేస్తున్న అభివృద్ధి కళ్ళకు కనిపిస్తోందని ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని అన్నారు.

సామాజిక కార్యక్రమాలతో వై.ఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -మెంటాడ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు సామాజిక కార్యక్రమాలతో మండలంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు రాయపిల్లి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాల పేరిట అనేక సంక్షేమ పథకాలు సృష్టించి నెరవేర్చి కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో స్థిరస్థానాన్ని సంపాదించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలం లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటడం, స్థానిక పిహెచ్‌సిలో పండ్లు ఫలహారాలు పంచడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రేగిడి రాంబాబు, మండల సచివాలయాల కనిమెరక త్రినాథ్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి అప్పలనాయుడు, పాశల ప్రసాద్ గేదెల సతీస్ సిరిశెట్టి నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఉద్యోగం సాధించిన సంధ్య

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఫలితాల్లో సివిల్ ఎస్.ఐగా జోన్ 2లో ఎస్.కోట మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన పోరుపురెడ్డి సంధ్య ఎంపి కయి నట్టు ఆమె కుటుంబ సభ్యులు గురు వారం తెలియజేశారు. 2018వ సంవత్సరం బ్యాచులో సంధ్య అన్నయ్య పి.వై.నా యుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్.ఐగా సెలెక్ట్ అయ్యి తెలంగాణలో ఏఆర్ ఎస్.ఐగా ఉద్యోగం చేస్తు న్నారు. కాగా ఒకే ఇంట్లో ఇద్దరు ఎస్.ఐలుగా ఉద్యోగాలు సాధించడం పట్ల వారి కుటుంబ సభ్యులు, ధర్మవరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధాశ్రమానికి వితరణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పెద వేమలి గ్రామంలో ఉన్న ఏ.బి.సి.డి వృద్ధాశ్రమంకు గురువారం శ్రీ ఆర్యవైశ్య సేవా సంఘం కంటోన్మెంట్ సభ్యులు పది వేల రూపా యలు విలువైన నిత్యావసర వస్తువులు తో పాటు మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముమ్మిడిశెట్టి సత్య నారాయణ మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడంలో చాలా తృప్తి కలుగుతుందన్నారు. కార్యదర్శి డిమ్స్ రాజు మాట్లాడుతూ ప్రతినెలా కిరాణా సరుకులు మరియు వారికి అవసరమైన వస్తువులు ఆరు నెలలు పాటు ఇచ్చేందుకు సిద్ధమయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం ఇంచార్జి లక్ష్మి, కోశాధికారి పూసర్ల వెంకట త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల, సహాయకుల మానవహారం

విశాలాంధ్ర - సీతానగరం : అంగన్వాడి కేంద్రాల సిబ్బంది డిమాండ్ల పరిష్కారం చేయాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె పదోరోజుకు చేరగా, గురువారం దున్నపోతుకు వినతి పత్రాన్ని అందజేశారు.దీంతో పాటు మానవహారాన్ని నిర్వ హించారు. సీపీఎం, రైతు సంఘాల నాయకులు పాల్గొని మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డి వేణు, రెడ్డి లక్షుము నాయుడు, మండల నాయకులు జి.వెంకట రమణ, ఈశ్వరరావు, రమణ మూర్తి, అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు వెన్నెల రామలక్ష్మి, మరడ సత్యవతి, లక్ష్మి, సునీత, శైలజ పాల్గొన్నారు.

పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - గజపతినగరం : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ సాధికారత శాఖ అధికారి బి.రామారావు అన్నారు. గురు వారం స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహములో ఆరు మండలాలకు చెందిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 156 మంది 10వ తరగతి విద్యార్థులకు మూడు కేంద్రాలు గజపతినగరం బొబ్బిలి ఎస్ కోట మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. పరీక్షల్లో ఎక్కువ మార్కులు ఏ విధంగా సాధించుకోవాలి పరీక్షా సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు అలాగే వసతి గృహాల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్డబ్ల్యూ ఓ స్వరూప కుమారి హెచ్డబ్ల్యుఓలు ఎం.గౌరీ ఎస్ అప్పలనాయుడు మీనాక్షి రామకృష్ణ సింహాచలం పాల్గొన్నారు.

ఎన్నికల రోల్ పరిశీలకుల ఆధ్వర్యంలో సమావేశం

విశాలాంధ్ర - పార్వతీపురం/సీతానగరం : ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురించిన అక్టోబర్ 27నుంచి ఇప్పటివరకూ చేపట్టిన మార్పులు, చేర్పులు, ఇతర సవరణలకు గలకారణాలతో నివేదికలు రూపొందించాలని ఎన్నికల రోల్ అబ్జర్వర్, ఉన్నతవిద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల ఓటరు నమోదు అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం సమావేశంను నిర్వహించారు.ఈసమావేశంలో ఫారం 6,7,8 దరఖాస్తుల ఆధారంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో అవలంబిస్తున్న విధానాల గురించి, చేపడుతున్న చర్యల గురించి అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగు కేంద్రాలు వారీగా సమీక్షించారు. జనాభా - ఓటరు నిష్పత్తిలో తేడాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కువ నిష్పత్తిలో ఉంటే కారణాలు విశ్లేషించాలని ఆయన సూచించారు. ప్రతిదరఖాస్తును పక్కాగా విచారణ జరగాలని, ఎండార్సుమెంటు నివేదిక సరిపోవాలని ఆయన ఆదేశించారు. విచారణకు సంబంధించిన పత్రాలు నిర్దుష్టంగా ఉండాలని, చేర్పులు మార్పులు జరిగితే వాటి వివరాలు స్పష్టంగా ఉండాలని ఆయన అన్నారు. మృతి చెందిన ఓటర్ల తొలగింపు ప్రక్రియ పక్కాగా చేపట్టాలని, సంబంధిత పత్రాలు ఉండాలని ఆయన అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ, సవరణ ప్రక్రియ చక్కగా చేపట్టి తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పన చేయాలని ఆయన అన్నారు. డిసెంబరు 26వరకు అందిన అభ్యంతరాలు, క్లైమ్ లు పరిష్కరించి తప్పులులేని తుది ఓటరుజాబితా ప్రకటించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు మాట్లాడుతూ జిల్లాలో నాలుగు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 196007 మంది ఓటర్లు, కురుపాం నియోజక వర్గంలో 189411 మంది ఓటర్లు, పార్వతీపురం నియోజకవర్గంలో 186856 మంది ఓటర్లు, సాలూరు నియోజకవర్గంలో 198251 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అందిన ప్రతి పిర్యాధును విచారించడం జరుగుతోందని ఆయన అన్నారు. మృతి చెందిన ఓటర్ల వివరాలు ఓటరు నమోదు అధికారి విధిగా పరిశీలించాలని ఆదేశించామని ఆయన చెప్పారు. ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా తయారీకి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

ఫారం 6,7,8 దరఖాస్తుల పరిశీలన: సమావేశం అనంతరం ఓటర్ల జాబితా పరిశీలకులు ఒక్కో నియోజకవర్గం నుంచి అయిదు పోలింగు కేంద్రాలకు చెందిన ధరఖాస్తులను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో సేకరించిన ఫారం 6, 7, 8 దరఖాస్తులను తనిఖీచేసారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, ఓటరు నమోదు అధికారులు సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.లావణ్య., కె.ఆర్.ఆర్.సి. ఎస్డిసి జి.కేశవ నాయుడు, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు రవికుమార్ లుపాల్గొన్నారు.

లచ్చయ్యపేట సందర్శన: జిల్లాకు విచ్చేసిన రోల్ అబ్జెర్వర్, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు ముం దుగా సీతానగరం మండలంలోని లచ్చయ్యపేట గ్రామాన్ని సందర్శించి పలువురు చేర్పులు, మార్పులు చేసిన ఓటర్లతో మాట్లాడారు. స్థానిక తహశీల్దార్ ఎన్వీ రమణ, ఆర్ ఐ శ్రీనివాసరావు, బిఎల్ఓలు ప్రీతి, కిరణ్‌తో మాట్లాడారు.

ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలి

ఓటర్ల జాబితా జిల్లా పరిశీలకులు శ్యామలరావు

విశాలాంధ్ర - విజయనగరం : ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని అధికారులను, జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు ఆదేశించారు. ఆయన గురువారం జిల్లాలో పర్యటించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షించారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన సవరణ ప్రక్రియ గురించి ముందుగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. దీనిపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ను శ్యామలరావు తిలకించారు. వివిధ అంశాలపై ఇఆర్ఓలను ప్రశ్నించారు. ఫారాల పరిశీలన, ఇపి రేషియో, జెండర్ రేషియో, డూప్లికేట్ ఓట్లు, తొలగింపులు, మార్పులు చేర్పులు తదితర అంశాలపై ఆరా తీశారు. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు. వాటిపై తీసుకున్న చర్యలను ఆరా తీశారు.

ధరఖాస్తుల తనిఖీ : ఫారమ్ 6,7,8 తదితర దరఖాస్తులను పరిశీలకులు శ్యామలరావు తనిఖీ చేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచీ హాజరైన బిఎల్ఓలు, ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారుల సమక్షంలో దరఖాస్తుల పరిశీలన జరిగింది. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత బిఎల్ఓలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అన్ని వివరాలను పూర్తిగా నమోదు చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ ఖచ్చితమైన నివేదికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా తప్పులు దొర్లితే నియోజకవర్గాల ఇఆర్ఓలు, ఏఈఆర్ఓలే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇఆర్ఓలు డి.వెంకటేశ్వర్రావు, సుదర్శన దొర, నూకరాజు, సుధారాణి, ఎంవి సూర్యకళ, బి.శాంతకుమారి, ఎ.సాయిశ్రీ , ఏఇఆర్ఓలు, డిటిలు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి 98 డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయులు పాలాభిషేకం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండల కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 98 డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయులు ముఖ్య మంత్రి పటానికి పాలాభిషేకం చేశారు. మానవతాది అయిన జగన్మోహన్ రెడ్డి 25 సంవత్సరాల తర్వాత తమకు ఉద్యోగాలు కల్పించి తమ కుటుంబాల్లో వెలుగులు నింపారని, సంఘంలో గౌరవప్రదమైన ఉద్యోగం ఇప్పించారని వారు కొనియాడారు. 24 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం ఖాయమని అంటూ తమకు ఉద్యోగాలు ఇప్పించిన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో చకుముఖి పోటీలు

విశాలాంధ్ర - తెర్లాం : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం జెడ్పీహెచ్ స్కూల్ తెర్లాం లో మండల స్థాయి చకుముఖి పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెర్లాం మండలం లో గల 10 ఉన్నత పాఠశాలలు నుండి మండల స్థాయికి ఎంపికైన 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో జెడ్పీ హెచ్ స్కూల్ తెర్లాం విద్యార్థులు మొదటి స్థానం లో నిలిచారు.జిల్లా స్థాయి కి ఎంపికైన వారికి మండల స్థాయి పరీక్షకు ఎంపికైన వారికి తెర్లాం మండల ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ వారి సహకారంతో ఎంఈఓ 1 జే.త్రినాథరావు చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2ఆర్. పాపారావు, జెడ్పీహెచ్ఎస్ తెర్లాం ప్రధానోపాధ్యాయులు రమేష్, యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జి. శంకరరావు జనవిజ్ఞాన వేదిక సభ్యులు సిహెచ్. నాగేశ్వరరావు కే.శ్రీను వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ ధర్నా

విశాలాంధ్ర - బెలగాం : అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ చేస్తున్న సమ్మెలో భాగంగా 10వ రోజు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో పార్వతీపురం పట్టణంలో ప్రదర్శన, మానవహారం నిర్వ హించారు. అంగన్వాడీలకు సిఐటియు నాయకులు బొత్స లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్ ఎఐసిసిటియు రాష్ట్ర నాయకులు డి. శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కన్వీనర్ పి. సంగం, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు మద్దతు తెలిపారు. ప్రాజెక్టు లీడర్లు మద్రాపు అలివేలు, సాలూరు గౌరీమణి, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుండి, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అంగన్వాడీలు ప్రదర్శన చేసి అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలిలో మానవహారం చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని నినాదాలు చేసి మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె చేస్తామని అంగన్వాడీలు అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు టి. రాజేశ్వరి, బి.నీలవేణి, పార్వతి, ధర్మావతి, ఎం.గౌరీ, కె.రాజేశ్వరి, బి.శాంతి, బి.సునీత, కల్పన, జయలక్ష్మి, జ్యోతి అధిక సంఖ్యలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కురుపాం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలును మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పల్లు రొట్టెలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇలాంటి గొప్ప సేవాభావంతో పనిచేసే ముఖ్యమంత్రి లభించటం వరం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.సుజాత, జడ్పీటీసీ జి.సుజాత, జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్,ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, మండల కన్వీనర్ ఐ.గౌరీశంకర్, మాజీ ఎఎంసి చైర్మన్ ఎన్.వెంకటరావు,వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు, బిసి వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కె.సురేష్, ఎంపీటీసీలు బంగారు నాయుడు, స్వామి యాజులు, సంతోషి, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

బియ్యం మిల్లులో కాటాల తనిఖీ

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని ఎన్జీఆర్ పురంలో గల వాసవి ఏజీఆర్ బియ్యం మిల్లుతో పాటు పలు గ్రామాల్లో గల బియ్యం లోని కాటాలను గురువారం తూనికలు కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ పీవీ రంగారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు అన్ని కాటాలు సక్రమంగానే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి రవిశంకర్ సాంకేతిక సహాయకులు పి.రామకృష్ణ పాల్గొన్నారు.

350 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - తెర్లాం : మండల ంలో లోచర్ల గ్రామంలో జెమ్స్ హాస్పిటల్ వారితో గ్రామ సర్పంచ్ ప్రతి నిధి గర్భాపు ముని స్వామి వారి అధ్వర్యంలో సుమారు 350 మంది రోగులకు వివిధ రకాల మందులు మరియు రోగ నిర్ధారణ పరీక్షలు జరిపించారు. ఈ కార్యక్రమంలో క్లినికల్ కార్డియాలజిస్ట్ డా. మర్రి దాయాకర్, ఎం.వెంకటేష్ (ఆర్థో), అర్.సూర్య కుమారి (గైనిక్), ఎం.లిఖిత (న్యూరో), ఎం.సింహాచలం (అసిస్టెంట్ మేనేజర్), ఏ.అబ్రహం (ఏరియా మేనేజర్), జే.వెంకట రమణ (పిఆర్ఓ) తదితరాలు పాల్గొన్నారు..

సేవా తత్వమే క్రీస్తు బోధనల సారాంశం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సేవా తత్వమే క్రీస్తు బోధనల సారాంశమని పట్టణానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ అవనాపు భాను ప్రకాష్ పేర్కొన్నారు, పట్టణంలోని అంబటి సత్రం జంక్షన్ లో గల ఏసు ప్రేమలయంలో గురువారం ఫ్రెండ్లీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి, పాస్టర్ అలజంగి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పట్టణానికి చెందిన చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ అవనాపు భాను ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టడం, దుస్తులు లేని వారికి దుస్తులు ఇవ్వడం వంటి సేవా తత్వాన్ని క్రీస్తు బోధించారని, ఈ మార్గంలో జనులంతా నడవాలని సూచించారు, పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతిరూపమైన ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికే అనుసరణీయమని పేర్కొన్నారు. పరమత సహనం,శాంతి మద్యపాన నిషేధం,అ హింస తదితర బోధనలు ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు. వికలాంగ సంక్షేమ పరిరక్షణ సంఘం నుంచి విజయనగరం మన్యం జిల్లాలకు చెందిన ప్రతినిధులు అధిక సంఖ్యలో ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆలపించిన క్రీస్తు స్తుతి గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ సువర్ణ, రవికుమార్, చౌదరి, మద్దిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లెండి 'సిక్స్ సిగ్మా'పై రెండు రోజుల వర్క్‌షాప్

విశాలాంధ్ర - డెంకాడ : గురువారం విజయనగరం జొన్నాడలోని లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ మెకానికల్ విభాగంలో 'సిక్స్ సిగ్మా'పై రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఎన్ ఎస్ టి ఎల్ సైంటిస్ట్ - వి. శ్రీనివాసరావు, కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలల మెకానికల్ విభాగ చివరి సంవత్సరం విద్యార్థులకు ఉత్పత్తి అభివృద్ధి, నాణ్యత నియంత్రణ మరియు గణాంక ప్రక్రియ నియంత్రణ పరంగా సిక్స్ సిగ్మా పాత్రను వివరించారు. రెండో రోజైన రేపు లెండి కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కె.శ్రీధర్ సిక్స్ సిగ్మా గ్రీన్ బెల్ట్ కోసం స్టాటిస్టికల్ టూల్స్ గురించి మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి మాట్లాడుతూ, వర్క్‌షాప్‌లు చేయడం ద్వారా నేర్చుకోవడంలో మంచి ముద్రలు వేస్తాయని, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం యొక్క సరికొత్త విషయాలను గురించి తెలుసుకోవడానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కన్వీనర్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సతీష్ పూజారి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె.సి.హెచ్.శేఖర్, రిసోర్స్ పర్సన్ కె.శ్రీధర్ మెకానికల్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10వ రోజుకి చేరిన అంగన్వాడీలు సమ్మె

చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తెలంగాణ కంటే వేతనాలు పెంచుతామన్నా ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ నీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని అంగన్వాడీ లు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె గురువారం నాటికి 10వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా చెవిలో పువ్వులు పెట్టుకొని అంగన్వాడీలు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ మానవహారం చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.పైడిరాజు, సిఐటియు నాయకులు ఏ.జగనోహాన్, యు ఎస్ రవికుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్చలు పేరుతో సమస్యలు పరిష్కారం చేయకుండా మా చెవిలో పువ్వులు పెట్టిందన్నారు. జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని చెప్పుకోవడమే తప్ప మహిళలు పది రోజులుగా రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు ముఖ్యమంత్రిని చేసుకున్న పాపానికి మహిళలు రోడ్లెక్కల్సి వచ్చిందన్నారు. అంగన్వాడీలు ఇళ్ళు, కుటుంబాలను వదిలి రోడ్లెక్కి నిరసనలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడిలు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంతో ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - బెలగాం/గరుగుబిల్లి : కాలానుగుణంగా ప్రబలే ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంతో మంచి ఫలితాలు ఉంటాయని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఈ మేరకు చిలకాం గ్రామంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ టి. హేమాక్షి పలు ఆరోగ్య సమస్యలున్న వారికి తనిఖీలు చేపట్టి మందులు అందజేశారు. ముఖ్యంగా శీతాకాలంలో సంభవించే అనారోగ్య లక్షణాలు అయినటువంటి జలుబు, దగ్గు, ఆయాసం, వాత వ్యాదులు, జీర్ణకోశ సంబంధిత సమస్యలున్న వారు ఎక్కువగా ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు. వీరికి యోగరజ గుగ్గులు, చ్యవన ప్రాస్, అగస్త్య హరితకి, అవిపతికర చూర్ణం, పంచగుణ, సైంద్వాది ఆయిల్, జత్యాది తైలం మొదలగు ఆయుర్వేద మందులు అక్కడ ప్రజలకు ఉచితంగా అందజేశారు. 100 మందికి పైగా తనిఖీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఆయుర్వేద వైద్యం వాటి ఆవశ్యకత పై అక్కడ ప్రజలందరికీ అవగాహన కల్పించారు. మన భారత ప్రాచీన కాలం నుండి ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది పైడితల్లి, పద్మ, రావివలస సిబ్బంది పద్మ, అనిల్, రాముడమ్మ పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట వంట వార్పుతో అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న 10వ రోజు సమ్మెలో భాగంగా స్థానికులు ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా గురువారం వంట వార్పు నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖకి బడ్జెట్ ఎక్కువగా కేటాయించి నాణ్యమైన పౌష్టి కాహారం లబ్ధిదారులకు అందించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సీఐటీయూ కార్యదర్శి మద్దిల రమణ, ఏఐటీయూసీ జిల్లా నేత వి.మాణిక్యం మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు పరిష్కారంకోరుతూ సమ్మె నోటీసు ప్రభుత్వా నికి ఇవ్వటం జరిగిందన్నారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి కార్మికులు సమ్మెలోకి వెళితే సమస్యలు పరిష్కరించడం మానేసి అంగనవాడి సెంటర్ల తాళాలు పగలగొట్టించడం సరైన పద్ధతి కాదన్నారు. అంగన్వాడీలను అణగదొక్కేందుకు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లను ఉపయోగించడాన్ని తప్పుబట్టారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఓట్లు వేస్తే మీపార్టీ అధికారంలోకి రాదని హెచ్చరించారు. కార్మికులు, స్కీం వర్కర్లు నిరుద్యోగ యువతీ యువకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, రైతన్నలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఓట్లు మీకు అవసరం లేదా చెప్పండని ప్రశ్నించారు. సమస్యను జటిలం కాకుండా సామరస్యంగా పరిష్క రించండి, చర్చలకు పిలవండని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో చెలికాని ముత్యాలు, ప్రాజెక్టు లీడర్లు డి.శ్యామల, డీ.జయలక్ష్మి, ఏఐటీయూసీ నాయకులు వి.మాణిక్యం, బి.సుశీల పాల్గొన్నారు.

2024లో టీడీపీ, జనసేన పార్టీలదే అధికారం

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర - చీపురుపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం - నవశకం ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమైందని ఒక నూతన అధ్యాయం సృష్టించిందని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. సభ విజయవంతం కావడంతో వైకాపా నాయకులకు చెమటలు పడుతున్నాయని విమర్శించారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేసిన టీడీపీ - జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పాదయాత్రలో తన అనుభవాలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, అధికారంలోకి వచ్చాక తాము ఏమేం చేయబోతున్నామో లోకేష్ వివరించారని చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి తమ నేతను ఆశీర్వదించారని.. నూతన ఉత్సాహంతో సభ నుంచి వెనుదిరిగారని తెలిపారు. రాబోయేది తెలుగుదేశం - జనసేన ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. యువగళం సభ విజయవంతం కావడంతో కొంతమంది వైకాపా నాయకులు అక్కసుతో అర్థం లేని మాటలు ఆడుతున్నారని నాగార్జున విమర్శించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమని చెప్పుకొంటున్న వైకాపా నేతలు.. గత నాలుగున్నరేళ్లలో ఈ ప్రాంత రూపురేఖలేమైనా మార్చారా? అని ప్రశ్నించారు. "తోటపల్లి పరిస్థితి ఏమిటి... రూపాయి అయినా ఖర్చు పెట్టారా, నిర్వహణ పనులు చేశారా? కనీసం పూడికలు తీయించారా? రైతాంగానికి వైకాపా చేసిన మేలు ఉందా?.. విశాఖకు కొత్తగా ప్రాజెక్టులు తెచ్చారా? శ్రీకాకుళం, విజయనగర జిల్లాలకు మీరు ప్రత్యేకంగా ఏమైనా చేశారా? పోనీ, విశాఖను ఆర్థిక రాజధానిగా చేయగలిగారా? ఇవన్నీ వదిలేశారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసేశార"ని తెలిపారు. తెదేపా - జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్రంతోపాటు, ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సభపై బురదజల్లేందుకు ప్రయత్నించవద్దని.. వైకాపా నేతలు ఏం చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని నాగార్జున అన్నారు.

విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - బెలగాం : విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ (విఆర్ఎ) సమ స్యలు పరిష్క రించా లని కోరుతూ గురు వారం సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ నాయకత్వంలో సత్తి కృష్ణ, రెడ్డి సింహాచలం, కొమ్ము నాగమణి, బోడయ్యలు కలసి వినతిపత్రాన్ని అటెండర్ జయలక్ష్మికి అందచేసి తహశీల్దార్ కు తెలియజేయమని తెలిపారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్నారని, డిపార్ట్ మెంట్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, గ్రామాల్లో నివసిస్తూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజలకు అందుబాటులో ఉండటం చేస్తుంటారని, పేరుకు మాత్రం పార్ట్ టైం ఉద్యోగులు కానీ రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారని, కావున వీరి సమస్యలు పరిష్కరిం చాలన్నారు. పే స్కేల్ వర్తింప చేయాలని, ఖాళీగా ఉన్న విఆర్వో పోస్టులు విఆర్ఎల చేత భర్తీ చేయాలని, నామినీలుగా పని చేస్తున్న వారిని విఆర్ఎలుగా రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విఆర్ఎలకు కూడా వర్తింపు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంక్షేమ రథసారథి ముఖ్య మంత్రివర్యులు గౌరవ నీయుల శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా విజయ నగరం పార్లమెంటు సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొని స్థానిక ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి సభ్యులు వలి రెడ్డి శిరీష, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి మరియు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పతివాడ రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్ మరియు మండల నాయకులతో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ ని కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పెద్ద కొడుకుగా సంక్షేమాన్ని అందిస్తూ, రాష్ట్ర ఉన్నత భవిష్యత్తు కోసం అభివృద్ధిని తన భుజస్కందాల పై వేసుకుని, దేశ చరిత్రలో ఎవరూ చేయని విధంగా, ఎవరూ ఊహించని విధంగా అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి రెండోసారి ముఖ్యమంత్రిగా అవ్వాలని కోరుకొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈ ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు, అనంతరం బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు రొట్టి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారుల శీను బాబు, రఘుమండ త్రినాధ, చందకు గురు నాయుడు, బెల్లాన త్రినాధ, కంది అప్పారావు, కంది పాపి నాయుడు, శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఇప్పిలి సూర్య ప్రకాష్ (గోవిందా), స్థానిక ఎంపిటిసిలు వార్డు మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, నాయకులు, చీపురుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రభాత్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, కోకన్వీనర్ బైరెడ్డి కామేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.